తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం 6 మార్చి 2025 | పేజీలు : 08



# మండల కేంద్ర ఆర్టీసీ బస్టాండ్‌కు కొత్త రూపం

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో రూ.24 లక్షల నిధుల మంజూరు
- సీసీ రోడ్డు నిర్మాణంతో గుంతలు, మురికి నీరు సమస్యలకు తెర
- ప్రయాణికులు, స్థానికులు స్పీకర్‌కు కృతజ్ఞతలు

**ధారూర్ మార్చి 05(జనం సాక్షి) :** గత పాలకుల నిర్లక్ష్యంతో దుస్థితికి గురైన మండల కేంద్ర ఆర్టీసీ బస్టాండ్ ఇప్పుడు కొత్త రూపం సంతరించుకుంది. బస్టాండ్ ఆవరణలో చెత్త పేరుకుపోవడం, గుంతలు పడటం, వర్షాకాలంలో మురికి నీరు నిలిచి దుర్వాసన వ్యాప్తి చెందడం వంటి సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ప్రతిరోజూ బస్టాండ్‌కు వచ్చే విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, మహిళలు ఈ సమస్యలతో నానా ఇబ్బందులు పడేవారు.

స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ దుస్థితిని మీడియా ద్వారా వెలుగులోకి తీసుకువచ్చారు. బస్టాండ్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా ప్రస్తావిస్తూ పలు కథనాలు ప్రచురితమయ్యాయి. ఆ కథనాలు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా.. స్పీకర్ వెంటనే స్పందించారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఆయన బస్టాండ్ అభివృద్ధి కోసం రూ. 24 లక్షల నిధులను మంజూరు చేయించారు.

ఈ నిధులతో బస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. గతంలో గుంతలతో, మురికి నీటితో నిండిపోయిన ప్రదేశం ఇప్పుడు సీసీ రోడ్డు వేసి శుభ్రంగా, సౌకర్యవంతంగా మారింది. కొత్తగా వేసిన సీసీ రోడ్డుతో బస్టాండ్ ఆవరణకు నూతన రూపం వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. ప్రయాణికులు కూడా ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్సులు ఎక్కడం, దిగడం సులభంగా మారిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా మండల ప్రజలు, ప్రయాణికులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా మండల అభివృద్ధికి చర్యలు కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు

# హత్య కేసు నిందితులకు 10 ఏళ్ల జైలు శిక్ష

## 2016లో మాదాపూర్‌లో జరిగిన ఘటన.. కూకట్‌పల్లి కోర్టు తీర్పు

- సైబర్ క్రైమ్స్ డీసీపీ ముత్యంరెడ్డి వెల్లడి

**శేరిలింగంపల్లి, మార్చి 05 (జనంసాక్షి) :** అన్నదమ్ముల మధ్య తలెత్తిన ఓ వివాదం చిలికి చిలికి గాలి వానగా మారి దారుణ హత్యకు దారితీసిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2016 లో చోటు చేసుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో కేసు పూర్వాపరాలను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా పరిధి కూకట్పల్లి కోర్టు తీర్పును వెలువరిస్తూ హత్యలో పాల్గొన్న నిందితులకు 10 సంవత్సరాల కట్టిన కారాగార శిక్ష విధించడం జరిగింది. ఈ క్రమంలో సైబర్ క్రైమ్స్ విభాగం డిసిపి ముత్యంరెడ్డి గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2016లో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి కోర్టు తీర్పు వెలువరించిందని డిసిపి వివరించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహేంద్ర ప్రసాద్ మిశ్రా (29), ధర్మేంద్ర ప్రసాద్ మిశ్రా (45), బీరేంద్ర ప్రసాద్ మిశ్రా (37) అన్నదమ్ములు. మాదాపూర్ పరిధిలోని సిద్ధిక్‌నగర్‌లో అద్దె గదిలో నివాసం ఉంటూ జీవనం సాగించేవారు. కాగా నవంబర్ 18, 2016 న వీరి మధ్యలో తీవ్రమైన గొడవ జరుగుతుండగా వారించడానికి వచ్చిన మరో సోదరుడు దేవేంద్ర ప్రసాద్ మిశ్రాపై ముగ్గురు నిందితులు కత్తి మరియు కిటికీ గాజు పలకతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడి ఘటనలో దేవేంద్ర ప్రసాద్ మిశ్రా గొంతు వద్ద తీవ్ర గాయాలు కావడంతో రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 701/2016గా కేసు నమోదు చేసి దర్యాప్తును కొనసాగించి నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయస్థానం వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించడం జరిగిందని డిసిపి తెలిపారు. అనంతరం పోలీసులు పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కేసులో విచారణ పూర్తి చేసిన రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి కోర్టు 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి సి. పావని నిందితులు ముగ్గురినీ దోషులుగా తేల్చి ఒక్కొక్కరికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 2 రూపాయల జరిమానాలను విధించడం జరిగిందని డిసిపి ముత్యంరెడ్డి పేర్కొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

## మండల బిజెపి అధ్యక్షుడు ఆశీరెడ్డి

**మోమిన్ పేట ఫిబ్రవరి 5 ( జనం సాక్షి) :** మన ప్రియతమ చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కొని జేకేఎంఆర్ ఫౌండేషన్ తరపున గురువారం మోమిన్పేట్ మండలంలోని రాళ్లగుడుపల్లి మరియు లచ్చనాయక్ తాండ గ్రామ పాఠశాలలో చదువుకున్నటువంటి ఒక నిరుపేద విద్యార్థినికి మెగావత్ పల్లవి, మెగావత్ సంజన, వర్య, మహాలక్ష్మిలకు ఆర్థిక సహాయం 2500 రూపాయలు చెక్కులు మోమిన్ పేట్ మండల భారతీయ జనతా పార్టీ మండల పార్టీ ఆశి రెడ్డిచేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో లచ్చానాయక్ తాండ సర్పంచ్ చవాన్ లక్ష్మి రాజు ఉప సర్పంచ్ చరణ్ లక్ష్మి ప్రధానోపాధ్యాయులు



రాళ్లగుడపల్లి సర్పంచ్ వర్య మహిపాల్ జగదీష్ టి వెంకటేష్ నారాయ ణ బోయిని అంజయ్య ఎం రాజు ఎం సాయి పాల్గొనడం జరిగినది భారత్ మాతాకీ జై కొండా విశ్వేశ్వర్ రెడ్డి సర్ నాయకత్వం వర్ధిల్లాలి



# ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేసిన మంత్రి శ్రీధర్ బాబు

**ఉప్పల్ మార్చి 05 (జనం సాక్షి):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ, ఉప్పల్ శాసనసభ సభ్యుడు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిర్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా చెక్కులు అందజ ేశారు. ఈ సందర్భంగా మొత్తం ఎనిమిది మంది వైద్య విద్యార్థులకు వారి విద్యకు అయ్యే ఖర్చుల కోసం చెక్కులను అందజేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ సమాజానికి సేవ చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలోని బిఎల్ఆర్ సేవా సంస్థ ద్వారా వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిపై బీఆర్ఎస్ ఫిర్యాదు

- ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడ్డారని ఆరోపణ
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారికి వినతి
- రిటర్నింగ్ అధికారి, ఏసీపీపై కూడా చర్యలు కోరిక

**ఇబ్రహీంపట్నం, మార్చి 05 (జనంసాక్షి) :** జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బృందం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఎన్నికల అధికారిని కలిసి వినతి అందజేశారు. మున్సిపల్ ఎన్నికలు – 2026, ఎన్నికల నియమావళిని యదేచ్ఛగా ఉల్లంఘించిన స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిపై విచారణ, కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏసీపి ఎన్నికల నిబంధనల ఉల్లంఘ నకు పాల్పడ్డారని ఈ విషయమై వారిపై తగు చర్యలు తీసుకొని విదుల నుండి తొలగించాలని వినతిలో కోరారు. మాజీ ఎంపీపీ పి కృపష్, జిల్లా యూత్ నాయకులు మంద సురేష్, నియోజ కవర్గం



బిఆర్ఎస్వి అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య, మాజీ కౌన్సిల్లరు వనము శ్రీనివాస్, నారగిని సుధాకర్ గౌడ్, బిఆర్ఎస్వి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు మదుపు శివ సాయి, కాకి రవీందర్ ముదిరాజ్ ,నర్సిగల ప్రవీణ్,కాకి సంతిష్, మహీందర్ ముదిరాజ్, లక్ష్మణ్,నాని,జి,పవన్ గౌడ్,యాచారం సురేష్, వెంకటేష్ వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

## రాజ్యసభ అభ్యర్థిగా వేం నరేందర్ రెడ్డి

# ఎంపికపై పరమేశ్వర్ రెడ్డి హర్షం



**ఉప్పల్ (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారిని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడంపై ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం, రాజకీయ అనుభవం దృష్ట్యా రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ తీసుకున్న సముచిత నిర్ణయమని తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి గారిని ఉప్పల్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు మందుముల పరమేశ్వర్ రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్ కలిసి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వారితో పాటు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి, బూపతి రెడ్డి కూడా పాల్గొన్నారు. భేటీ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడిగా ఆయన రాష్ట్ర ప్రజల సమస్యలను పార్లమెంట్ వేదికగా సమర్థంగా ప్రస్తావించి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వేం నరేందర్ రెడ్డి చేసిన సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీకి ఆయన నాయకత్వం మరింత బలం చేకూరుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### సీఐటీయూ వ్య.కా.సంఘం,కేవీపీస్



**యాలాల మార్చి 5 (జనంసాక్షి) :** కొడంగల్ మండల కేంద్రంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చెయ్యాలని గురువారం బషీరాబాద్ మండల కేంద్రంలో సీఐటీయూ,వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీస్ ఆధ్వర్యంలో మహిళా జిల్లా సదస్సుకు సంబందించిన కరపత్రం విడుదల చేశారు. ఈనెల 7న కొడంగల్ నియోజకవర్గంలో నిర్వహించబోయే అంతర్జాతీయ మహిళా జిల్లా సదస్సుకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్,వ్యవసాయ జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప, కేవీపీస్ జిల్లా నాయకులు సురేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం వేడుక కాదు, అది సుదీర్ఘ పోరాటాల ఫలితం. 1917లో కోఫెన్ హెగన్లో జరిగిన రెండవ అంతర్జాతీయ సోషలిస్ట్ మహిళల సదస్సులో క్లారా జెడ్ మెన్ చేసిన ప్రతిపాదిన మేరకు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం జరుపుకోవడం ప్రారంభమైనది. 1857 మార్చి 8న న్యూయార్క్ లోని గవర్నమెంట్ కార్మికులు 8గంటల పని దినం మరియు మెరుగైన వేతనాల కోసం తొలిసారిగా వీధుల్లోకి వచ్చి పోరాడారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాటం స్పూర్తితో మార్చి 1నుండి 7 వరకు విస్తృతంగా కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించాలని 2026 మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఐక్యంగా జరపాలని ఐద్వా, సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, యువజన, విద్యార్థి సంఘాల అఖిలభారత కమిటీలు నిర్ణయించాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో 2026 మార్చి 7న కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే భారీ ప్రదర్శన సభను అంగన్వాడీ, ఆశ వర్కర్లు, వ్యవసాయ కూలీలు, మహిళాలు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కార్మికులు లక్ష్మి,చందు, బుజ్జమ్మ, దేవమ్మ, జగ్గమ్మ,జగ్గప్ప తదితరులు పాల్గొన్నరు.

# శ్రామిక మహిళల ఉపాధి పై పాలకుల దాడి.హక్కుల రక్షణకై పోరాడుదాం

- ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి వై.గీత



**నవాబుపేట్ మార్చి 5 (జనంసాక్షి):** దేశవ్యాప్తంగా శ్రామిక మహిళల ఉపాధిపై దాడులు విచ్చల విడిగా పెరిగిపోయా,మోడీ రాజ్యంలో మహిళలపై లైంగిక దాడులు కరిగిపోయినాయి, హంతకులను, నేరస్తులను బిజెపి, ఆర్ఎస్ఎస్,మోడి అనుచరులు పూలదండలేసి ఊరేగింపులు చేస్తున్నారని శ్రామిక మహిళల ఉపాధిపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా శ్రామిక మహిళలు పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.గీత పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద ప్రగతిల మహిళా సంఘం పిఓడబ్ల్యూ మార్చ్చి 8 పిలుపు పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వై గీత మాట్లాడుతూ 1975లో ఐక్యరాజ్యసమితి నిర్ణయం మేరకు ప్రపంచవ్యాప్తంగా మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళల పోరాట దినోత్సవం నిర్వహిస్తున్నారని 51 సం.లుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపు కుంటున్నా మహిళల కు ఎంత మాత్రం రక్షణ లేదని, బ్రాహ్మణీయ,పురుషాధిక్య సమాజ శీవైపు సతీసహగమనం వైపు మనుధర్మ శాస్త్రం, మతోన్మాద సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు బిజెపి దాని అనుబంధం సంస్థలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. నేడు ఉపాధి హామీపథకాన్ని విబిజి రాంజీ పథకంగా మార్చారని,వికసిత భారత్, గ్యారెంటీ ఫర్ రోజ్గార్, అజీవికా మిషన్ గ్రామీణ, అమృత్ భారత్,ఉద్యోగ భారత్,బేటి బచావో బేటి పడావో,మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా, అచ్చే దిన్,స్వావలంబన అంటూ ఆత్మ నిబ్బర్ పేరుతో దేశాన్ని, సంస్థలను,వ్యవసాయ రంగాన్ని, అడవులను,ప్రజల సొమ్మును కార్పొరేట్ సంస్థలకు అమ్ముకోవడమే కర్తవ్యంగా మోడి ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. స్త్రీ పురుష సమానత్వం కై శ్రామిక మహిళల ఉపాధి పై జరిగే దాడికి వ్యతిరేకంగా మహిళల హక్కుల సాధనకు 501వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కమిటీ పిలుపునిచ్చిందని అందువల్ల 51 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవ సభలను నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు అర్జిల, గాయత్రి ,సునీత,మమత, సునిత, సత్యమ్మ,అంజమ్మ, మున్నీ పాల్గొన్నారు.

# ఎల్లకొండ గ్రామాన్ని ఆదర్శవంతంగా చేయడమే నా లక్ష్యం గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్



**నవాబుపేట్ మార్చి 5 (జనంసాక్షి):** స్థానిక సంస్థ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే నా లక్ష్యం అంటూ నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కావలి కొండల్ యాదవ్ గురువారం ఆయన మాట్లాడుతూ స్థానిక సర్పంచి ఎలక్షన్లో గ్రామం కి ఇచ్చిన హామీలను నెరవేర్చడమే నా లక్ష్యం అంటూ గురువారం గ్రామంలోని 3. కొత్త బోర్లు, పాతవి మూడుపోలను ప్రెస్సింగ్ చేయడం మొదలు పెట్టినాడు. ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నటువంటి గ్రామం ప్రజలు సర్పంచి ఎలక్షన్లు మాకు త్రాగడానికి నీళ్లు లేవు బోరువేయించాలని అభ్యర్థిని గ్రామస్తులు అడిగారు నన్ను సర్పంచిగా గెలిపించినట్లైతే తప్పకుండా బోరు నా సొంత డబ్బులతో వేస్తానని హామీ ఇచ్చారు. బోరు ఇయ్యని వెడల గ్రామ మెడిసి వెళ్లిపోతానని అభ్యర్థిగా ఉన్నటువంటి కొండల్ యాదవ్ గ్రామస్తులకు మాట ఇచ్చారు. మాట ఇచ్చిన ప్రకారం ఎలక్షన్లో సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన కావలి కొండలు యాదవ్ నూతనంగా గ్రామంలో మూడు కొత్త బోర్లు వేయడమైనది, మూడు పాతబొల్లను ప్రెస్సింగ్ చేయించి నీళ్లను గ్రామస్తులకు అందించే విధంగా చేస్తానని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాలలో గ్రామంలోని సమస్యలు ఎక్కడ ఏదేమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే నాకు వెంటనే సమాచారం ఇచ్చునా ఎడల ఒక సంవత్సరం లోపల సమస్యలను తీర్చి దిద్దుతానని సర్పంచి కొండల్ యాదవ్ తెలిపారు. ఎల్లకొండ గ్రామంలో మంచి నీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని బోర్ వేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండల్ యాదవ్, ఉప సర్పంచ్ రామచందర్ వార్డు మెంబర్ సభ్యులు , గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# వేం నరేందర్‌రెడ్డికి బుయ్యని శుభకాంక్షలు

### ఐటీ మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు (జనంసాక్షి):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డిని తాండూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆర్బీ ఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం వేం నరేందర్ రెడ్డిని బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నికైన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాంక్షలు తెలిపారు. అదే విధంగా హైదరాబాద్ లోని మంత్రి క్వార్టర్స్‌లో ఐటీ శాకమంత్రి శ్రీధర్ బాబును బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. వ్యక్తి గత వ్యాపారంతోపాటు తాండూర్ రాజకీయాల పై చర్చించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ చైర్మన్ కోసం చర్చలు జరిపినట్లు తెలుస్తుంది.

# విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ వారు పరీక్ష కిట్లను అందజేయడం అభినందనీయం

### కేశవరం ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు



**శామీర్ పేట్, మార్చి 5 (జనంసాక్షి):** కేశవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ వారు ఎగ్జామినేషన్ కిట్టును 27 మందికి ఎం నగేష్ గురువారం రోజు వారి రోజమ్మ వర్ధంతి సందర్భంగా కిట్టులను విద్యార్థిని, విద్యార్థులకు అందించడం జరిగింది. అదేవిధంగా హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ వారు ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామినేషన్ ఫీజులు, పిల్లలకు ఎగ్జామ్ కిట్ ను అందిస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించు కొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ..హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ వారు పేద విద్యార్థిని విద్యార్థుల కొరకు చేస్తున్న సేవా కార్య క్రమానికి కృతజ్ఞతలు తెలియ జేస్తూ ఇలాంటి సేవలను ఎంతోమంది విద్యార్థులకు నిరంత రాయంగా అందించే విధంగా ఆ భగవంతుడు వారికి ఆయురారోగ్యాలను ఆర్థిక పుష్టిని అందించా లని కోరుకుంటున్నానని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తోటే విజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న నిరుద్యోగ మార్చ్

### ఈనెల 14న టీజీపీఎస్సీ.. 15న అసెంబ్లీని ముట్టడిస్తాం: మోతీలాల్ నాయక్



**సికింద్రాబాద్( జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈనెల 13వ తేదీన దిల్సుక్నగర్ లో పదివేల మంది విద్యార్థులతో నిరుద్యోగ మార్చ్ ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన లైబ్రరీ వద్ద నిరుద్యోగ మార్చ్ కు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించి ఉద్యోగ నోటిఫి కేషన్ విడుదల చేయాలన్నారు. లేదంటే ఈ నెల 13వ తేదీన నిరుద్యోగ మార్చ్ , 14వ తేదీన టీజీపీఎస్సీని, 15వ తేదీన అసెంబ్లీని ముట్టడి స్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాన్సీ, ఆస్మా, రామకృష్ణ, కయ్యు వెంకటేష్, సురేష్ చౌహాన్, కిరణ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి ఉద్యోగరీత్యా బదిలీ తప్పనిసరి

- మండల పంచాయతీ అధికారి రవి నాయక్
- బదిలీపై వెళ్లిన కార్యదర్శులకు ఘన సన్మానం



**బొంరాస్ పేట,మార్చి 5 (జనంసాక్షి) :** జీవో నెం. 317 అంతర్ జిల్లాల బదిలీల్లో భాగంగా గత నాలుగేళ్ల క్రితం వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట మండలానికి వచ్చిన ఇద్దరు పంచాయతీ కార్య దర్శులు నాగరాజు,రాజేష్ తిరిగి అదే జీవో నెం. 317 అంతర్ జిల్లాల బదిలీల్లో భాగంగా వికారాబాద్ జిల్లా నుండి తమ సొంత జిల్లాకు బదిలీ అయ్యారు.రేగడి మైలారం పంచాయతీ కార్య దర్శి గా నాగరాజు, తుంకిమెట్ల పంచాయతీ కార్యదర్శి గా రాజేష్ ప్రజలకు ఉద్యోగ రీత్యా సేవలందించి అందరి మన్ననలు పొందారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల పంచాయతీ అధికారి రవి నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వెళుతున్న ఇద్దరు కార్యదర్శులు నాగరాజు,రాజేష్ కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం సమావేశాన్ని మండల పంచాయతీ అధికారి రవి నాయక్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగరీత్యా బదిలీ తప్పనిసరి అని ప్రతి ఒక్కరూ బదిలీ కాక తప్పదన్నారు.చేసిన ఉద్యోగంలో మన్ననలు పొందడం అరుదని అనతి కాలంలోనే నాలుగేళ్ల కాలపరిమితిలో నాగరాజు,రాజేశ్ గ్రామ ప్రజల మన్ననులతో పాటు తోటి పంచాయతీ కార్యదర్శుల మన్ననలు పొందాలని గుర్తు చేశారు. పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తూ మరెన్నో మండల,జిల్లా స్థాయి ఉద్యోగాలలో స్థిరప డాలని తోటి పంచాయతీ కార్యదర్శులు ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో ఈసీ ఇలియాస్, పంచా యతీ కార్యదర్శులు వెంకటయ్య,సిద్దయ్య, రాజేష్, నరేష్,యాదయ్య,మహేశ్వరి,సువర్ణ,నక్షత్ర,సోనీ,శో భరాణి,ఆండాలు,సంపత్ కుమార్ రెడ్డి, బసంత్ రెడ్డి,నరేందర్,రమేష్ రాథోడ్,ప్రమోద్ ,నర్సింలు, హర్షద్,శ్రీనివాస్,కార్తీక్,రవి నాయక్ ,ప్రభాకర్, చైతన్య రెడ్డి, శివలింగప్ప,ఈ పంచాయతీ ఆపరేటర్లు హనుమయ్య,సతీష్,రాజు పాల్గొన్నారు.

## కాచిగూడలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**కాచిగూడ (జనంసాక్షి):** కాచిగూడలో ఉన్న శ్రీ ఉత్తరాది మఠానికి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్స వాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడుతుం డగా, స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషే కాలు నిర్వహించారు. భక్తుల కోరికల మేరకు స్వామివారికి పుష్పాలం కరణ చేసి విశేషంగా అలంకరిం చారు. ఈ సందర్భంగా యాగం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉదయం స్వామివారికి అంకు రార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంకురార్పణ అనంతరం పుణ్యాహవచనం చేసి యాగం ప్రారంభించి బ్రహ్మోత్సవాలను అధికారి కంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొని వేద మంత్రా లతో కార్యక్రమాలను శోభాయ మానంగా నిర్వహించారు. ఇప్పటికే ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు రాబోయే రోజులలో భక్తి వైభవంగా కొనసాగనున్నాయి. రథోత్సవం, ప్రత్యేక సేవలు, స్వామివారి ఊరేగిం పులు వంటి పలు ఆధ్యాత్మిక కార్యక్ర మాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఆలయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 13వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసా గను న్నాయి. ఈ ఉత్సవాల చివరి రోజున శ్రీ సత్యనారాయణ స్వామి పల్లకి సేవను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కాచిగూడ పరిసర ప్రాంతాలు భక్తిరసంతో నిండిపోయాయి. భక్తులు స్వామివారి దర్శనం కోసం భారీగా తరలివ స్తుండటంతో ఆలయ పరిసరాలు ఆధ్యా త్మిక వాతావరణంతో కళకళలాడుతున్నాయి.

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం పొంచి ఉన్న ప్రమాదం

- ప్రాణాలు పోతే తప్ప స్పందించరా
- పలుమార్లు విన్నవించిన పట్టించుకోని వైనం
- మరమ్మతులు చేయాలని కోరుతున్నా వార్డు ప్రజలు



**ధారూర్ మార్చి 05 (జనంసాక్షి):** నిత్యం ప్రజలు పశువులు ప్రధాన రహదారిపై తిరుగుతుంటాయి ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం మారడంతో కాలనీవాసులు పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించిన పట్టించు కోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రాణాలు పోతే తప్ప స్పందించరా అని ప్రజలు అంటున్నారు.మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో మల్లికా ర్జున స్వామి ఆలయం సమీపంలో ప్రమాదకరంగా కరెంటు స్తంభం శిథిలా వ్యవస్థకు చేరింది.రోడ్డుకి అనుకుని ఈ స్తంభం ఉంది.ఈ విషయంపై విద్యుత్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో గ్రామస్తులు విమర్శలు చేస్తున్నారు.ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే ఆ విద్యుత్ స్తంభానికి మరమ్మతులు చేపట్టాలని తొమ్మిదో వార్డ్ ప్రజలు కోరుతున్నారు.

## శంషాబాద్‌లో బీఆర్ఎస్‌లోకి చేరికలు

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం లో పేదలపై జరుగుతున్న అన్యాయాలను చూసి రాష్ట్ర ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసీ 118 శంషాబాద్ డివిజన్ నాయకుడు రాచమల్ల జయసింహ ఆధ్వర్యంలో చిన్నగోల్కొండ గ్రామానికి చెందిన పలువురు నాయకులు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తిక్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపిటిసి, పాక్స్ మాజీ డైరెక్టర్ ఆర్.జంగయ్య అనుచరులు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని, అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో సారా బాలరాజ్ గౌడ్, ఆర్.చరణ్ తేజ, ఉస్మాన్, ప్రభాకర్, నగేష్, మొహమ్మద్, షేకర్, సురేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం.మోహన్, నాయకులు కె. శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, జి.రాజేందర్, ఎం.శ్రీనివాస్, కొలను ప్రదీప్ రెడ్డి, సయ్యద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సైబరాబాద్ కమిషనర్ సృజన



**రాజేంద్రనగర్, మార్చి 5 (జనంసాక్షి):** నార్సింగి సర్కిల్లో సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాన్ని గురువారం సైబరాబాద్ కమిషనర్ సృజన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న సేంద్రియ ఎరువు తయారీ విధానం, వ్యర్థాల నిర్వహణ, శుభ్రత పరిస్థితులను పరిశీలించి అక్కడి సిబ్బందితో చర్చించారు. ఇంటి వద్ద నుంచే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్నారా, ప్రజలు ఎంత మేరకు సహకరిస్తున్నారు, ప్రతిరోజూ ఎన్ని టన్నుల తడి చెత్త కేంద్రానికి చేరుతోంది, ఆ చెత్తను ఎలాంటి విధానంలో ప్రాసెస్ చేసి సేంద్రియ ఎరువుగా తయారు చేస్తున్నారనే విషయాలను కమిషనర్ సృజన వివరంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే చెత్తను ఇంటి వద్దే తడి,పొడి గా వేరు చేసి ఇవ్వాలనే విషయంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారుసేంద్రియ ఎరువు తయారికి తీసుకునే సమయం, రోజువారీగా ఉత్పత్తి అయ్యే ఎరువు పరిమాణం, ఆ ఎరువును పార్కులు, మొక్కల పెంపకంలో ఎలా వినియో గిస్తున్నారన్న అంశాలపై కూడా ఆమె వివరాలు కోరారు. వ్యర్థాలను సక్రమం గా నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో డిసీ కృష్ణమోహన్ రెడ్డి, డి.ఇ. సంజయ్, ఏ.ఇ. సంతోష్, అలాగే శానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం పాల్గొన్నారు.

## ఆఫీస్ సబ్బార్డినేట్ జంగయ్య పదవి విరమణ



**జిల్లేడు చౌదరి గూడా (జనంసాక్షి):** జిల్లేడు చౌదరిగుడా తాసిల్దార్ కార్యాల యంలో ఆఫీస్ సబార్డినేట్ గా విధులు నిర్వహించిన జంగయ్య గురువారం నాడు పదవీ విరమణ తీసుకున్నారు. ఫిబ్రవరి 28 తో తనకు 61 సంవత్సరం పూర్తి కాగా తనకు పదవి విరమణ ఇచ్చారు. ఇందులో భాగంగా కావలి జంగయ్యను తాసిల్దార్ జగదీశ్వర్ శాలువాతో చిరు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉప తాసిల్దార్ భాస్కర్. సీనియర్ అసిస్టెంట్ మహేందర్. ఆర్ ఐ సలీం. ప్రకాష్. జూనియర్ అసిస్టెంట్ సౌందర్య. సంతోష. పద్మ. చెన్నయ్య. జిపిఓ శ్రీను. రామస్వామి. షబ్బీర్. పాల్గొన్నారు.

## కాచిగూడలో వరద పునీటి పైప్‌లైన్ పనుల పరిశీలన



**కాచిగూడ మార్చి 05 (జనంసాక్షి):** నింబోలిఅడ్డలో చేపడుతున్న వరద పునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ కన్న ఉమా రమేష్ యాదవ్ పరిశీలించారు. అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ అక్కడ జరుగు తున్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచిం చారు. పనులు సకాలంలో పూర్తి చేసి స్థానిక ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చూడాలని తెలిపారు.పరిశీలనలో భాగంగా పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించిన కన్న ఉమా రమేష్ యాదవ్, స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను కూడా తెలుసుకున్నారు. అభివృద్ధి పనులు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్ యాదవ్, భీమరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రత తనిఖీ

### ఐపీఎస్ యోగేష్ గౌతమ్



**షాబాద్, మార్చి 05(జనంసాక్షి) :** భద్రతాపరమైన చర్యలను పర్యవేక్షణలో భాగంగా గురువారం మండల పరిధిలోని అమెజాన్ డేటా సెంటర్ ను డీసీపీతో కలిసి పర్యవేక్షించిన ఐపీఎస్ యోగేష్ గౌతమ్. అనంతరం మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ ను సందర్శించి ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తో సిబ్బంది విధుల గురించి చర్చించి అడిగి తెలుసుకుని భద్రతాపరంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

- ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి
- విద్యార్థులకు ప్యాడ్ లతో పాటు పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ అందచేత
- విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి



**బోడుప్పల్ (జనంసాక్షి):** విద్యార్థులు లక్ష్యశుద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి గారు పిలుపునిచ్చారు. ఈరోజు ఉదయం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్,9వ డివిజన్ మేడిపల్లి ,10వ డివిజన్ పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన పరీక్ష ప్యాడ్‌లతో పాటు పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ పదో తరగతి అనేది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే తొలి మెట్టు అని, ఈ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని ఆయన తెలిపారు. పరీక్షల పట్ల భయం వీడి, పూర్తి ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. పేద విద్యార్థులకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే ఆర్.వి ఫౌండేషన్ ద్వారా ఈ చిన్న సహాయం అందిస్తున్నామని, భవిష్యత్తులో విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించి, తమ తల్లిదండ్రులకు , గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మేడిపల్లి ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ మజర్, నాగరాజు, బర్రె నాగరాజు, శరత్ గౌడ్, ప్రభంజన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## నిందితులను తక్షణం శిక్షించాలి

### ప్రజాసంఘాల నిరసనలకు సిపిఐ(ఎం) మద్దతు



**ముషీరాబాద్, (జనంసాక్షి):** నాగర్కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక, దళిత కుటుంబాలపై జరిగిన దాడిని, రెండు నెలల పసిపాప హత్యను ఖండిస్తూ రజక, ప్రజా సంఘాలు చేపట్టిన నిరసన కార్యక్రమాలలో అరెస్టయిన వారిని గురువారం చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్, సీనియర్ నాయకులు డీజీ నరసింహారావు లు కలిసి సంపూర్ణ మద్ధతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మెర గ్రామ సర్పంచ్ రాంరెడ్డి, ఇతర నిందితులపై ఘటన జరిగి రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ గానీ, హత్య కేసు గానీ నమోదు చేయలేదన్నారు. రాష్ట్ర మంతా ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు ఘటనను ఖండి స్తున్నా, హోం మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పం దించకపోవడం విచారకరనన్నారు. బాధితులకు అండగా నిరసన తెలుపు తున్న ప్రజా సంఘాల నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామి కమనీ, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కేసు విచారణ కోసం ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి, నిందితులను అరెస్టు చేసి కఠిన శిక్ష పడేలా చూడాలనీ డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయకపోతే, రాబోయే శాసనసభ సమావేశాల సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడిస్తామని, రేపు, ఎల్లుండి ప్రజాసంఘాలు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొని, సంపూర్ణమద్ధతు తెలియజేస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుందన్నారు.

## నూతన ఎంఈఓ నిరంజన్‌కు శుభాకాంక్షల వెల్లువ



**రాజేంద్రనగర్, మార్చి 5(జనంసాక్షి):** మణికొండ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌కి మండల విద్యా అధికారి గా పదోన్నతి లభించడంతో గురువారం ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీఎంసీ పరిధిలోని మణికొండ, నెక్నాపూర్ డివిజన్లకు చెందిన మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె. నరేంద్ర రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణ రెడ్డి తదితరులు నిరంజన్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ విద్యా రంగంలో ఆయన చేసిన సేవలను ప్రశంసిస్తూ, ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన తరువాత కూడా విద్యా అభివృద్ధికి మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన నిరంజన్ తమకు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరప్ప, ఏర్పుల కుమార్, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## తెలంగాణ నుంచి రాజ్యసభకు వేం నరేందర్ రెడ్డి నామినేషన్‌కు శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 127, 128 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు జితేందర్ , కిరణ్ కుమార్, షేక్ హాజీ, శ్రీధర్ లు కూడా పాల్గొని వేం నరేందర్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఆయన రాజ్యసభ సభ్యునిగా రాష్ట్ర ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో సమర్థంగా ప్రస్తావించి తెలంగాణ అభివృద్ధి కి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 84 ఏళ్ల వృద్ధురాలికి విజయవంతమైన వెన్నెముక శస్త్రచికిత్స




**సికింద్రాబాద్ (జనంసాక్షి):** మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన 84 ఏళ్ల సుజాతకు క్లిష్టమైన వెన్నెముక శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించి సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు మళ్లీ నడిచేలా చేశారు. గత పదేళ్లుగా తీవ్రమైన నడుము నొప్పితో బాధపడుతున్న ఆమె, ఇటీవల పూర్తిగా మంచానికే పరిమితమయ్యారు. పరీక్షల్లో స్పైనల్ కెనాల్ స్టెనోసిస్ మరియు వెన్నెముక క్షీణత ఉన్నట్లు గుర్తించారు. సీనియర్ స్పైన్ సర్జన్ డా. రమేష్ శీఘకొల్లి నేతృత్వంలోని వైద్య బృందం 'లంబార్ డికంప్రెషన్' శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. వృద్ధాప్యంలో కూడా సరైన వైద్య పరీక్షలు, నిపుణుల పర్యవేక్షణ ఉంటే శస్త్రచికిత్సలు సురక్షితంగా చేయవచ్చని ఆయన తెలిపారు. ప్రస్తుతం సుజాత ఆరోగ్యంగా ఉండి నొప్పి లేకుండా నడుస్తున్నారు. ఈ శస్త్రచికిత్సలో డా.శ్రీనివాస్ సలాడి, డా.ప్రదీప్ , మెడికల్ సూపరిం టెండెంట్ డా. ప్రశాంత్ పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఏఎంసి చైర్మన్ నర్సింలు యాదవ్



**శామీర్ పేట్, మార్చి 5(జనంసాక్షి):** పేద ప్రజల మౌలిక వసతుల కల్పనకే కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతుందని మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. గురువారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో పొన్నాల గ్రామంలో రాగి స్వాతి - బాల్ రెడ్డిల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ ,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశంలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాపి రెడ్డి,మల్లేష్ యాదవ్, మున్సిపల్ సెక్రటరీ దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్, తుము వేణుగోపాల్ , దామోదర్ రెడ్డి , మహేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బత్తీని నర్సింగ్ రావు, ఎరుకల యాదగిరి, కంగ్రెస్ నాయకులు బత్తీని పాండు,రాగి మహేందర్ రెడ్డి ,తడసిన నరసింహ రెడ్డి,మెడబోయిన వెంకటేష్, కంఠం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల డిపోలో జాతీయ భద్రత వారోత్సవాలు



**బోడుప్పల్ (జనంసాక్షి):** ప్రతి ఒక్కరు అగ్నిప్రమాద విపత్తు లు సంబవించిన ప్పుడు నివారించటంతో పాటు వ్యక్తిగత భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆర్టీసీ చెంగిచర్ల డిపో మేనేజర్ కె. కవిత సూచించారు. జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా ఆర్టీసీ చెంగిచర్ల డిపోలో గురువారం చర్లపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాలను నివారించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా స్పందిం చాలి, మంటలను ఎలా అదుపు చేయాలి, ఫైర్ ఎక్స్టింగ్విషర్లను ఎలా వినియో గించాలి అనే అంశాలను ప్రాక్టికల్‌గా సిబ్బందికి వివరించారు. డిపోలో అగ్నిప్రమాదం జరిగినట్లు ఊహాత్మక పరిస్థితిని సృష్టించి మంటలను అదుపు చేసే విధానాలను ప్రదర్శించారు. డిపో మేనేజర్ కె. కవిత మాట్లాడుతూ ఉద్యోగులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రదేశాల్లో జాగ్రత్తలు తీసుకోవడం, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో వ్యవహరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు ఎప్పుడు ఎక్కడైనా సంభవించే అవకాశం ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో భయపడకుండా వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో పాటు ప్రాథమిక రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, భద్రతా పరికరాల వినియోగంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

### మండల విద్యాధికారి అశోక్



**మర్పల్లి (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల విద్యాధికారి అశోక్ అన్నారు. గురువారం విలేకరుల సమా వేశాన్ని ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో తీర్ణులై, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మెరుగైన విద్యా బోధన ఒక ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందన్నారు. తల్లిదండ్రులకు ఫీజుల భారం లేకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాల ను అందిస్తూ ఆంగ్ల మాధ్యమాలలో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఆయన కోరారు. మండల విద్యావ్యవస్థను మెరుగుపరిచేందుకు నా వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# నేటి నుంచి ఈగల్ ఫోర్స్ అవగాహన కార్యక్రమాలు

**వికారాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి):** తెలంగాణ – ప్రజా పాలన – ప్రగతి ప్రణాలిక – 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం–రాష్ట్రంలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఈగల్ ఫోర్స్ అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాలిక" అనే బ్యానర్ కింద తెలంగాణ ప్రభుత్వం మార్చి 6 నుండి 12 వరకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు. పిల్లల భద్రత మరియు మాదకద్రవ్య వ్యతిరేక డ్రైవ్. "నాషా ముక్త్ తెలంగాణ"లో భాగంగా, డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ( ఈగల్ ఫోర్స్) ఎలైట్ యాక్షన్ గ్రూప్, తెలంగాణ, మాదకద్రవ్యాల ముట్టడి నుండి రాష్ట్రాన్ని శుభ్రపరచడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ప్రతి మండలం నుండి 4 గ్రామాలలో మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన ప్రచారాలను నిర్వహించడానికి తేదీల వారీగా జిల్లా కార్యక్రమ షెడ్యూల్‌ను సిద్ధం చేసింది.మన వికారాబాద్ జిల్లాలో తేది 6 రోజు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన ప్రభావవంతమైన సందేశాల వ్యాప్తి కోసం పైన పేర్కొన్న అవగాహన కార్యక్రమంలో పాల్గొనమని ఆదేశించాలని అభ్యర్థించారు,

**1.బంట్వారం:** బంట్వారం తోర్మామిడి, రొంపల్లి, సల్బుత్తాపూర్
**2.బషీరాబాద్ :** బషీరాబాద్, మైల్వార్, నవల్గా, ఎక్మాయి
3. బొంరాస్ పేట్ : బొంరాస్ పేట్ తుంకిమెట్ల, బురంపూర్, ఏర్పుమల్ల
4.ధరూర్: ధరూర్ కేరెల్లి, నాగసముందర్, నాగారం
5.దోమ:దోమ, దాదాపూర్,దిర్సంపల్లి, మోత్కూర్
6.దౌల్తాబాద్: దౌల్తాబాద్, గోక ఫసల్వాద్, బాలంపేట్, మాటూర్,
**7.దుద్యాల్ :** దుద్యాల్, కుదురుమల్ల, పోలేపల్లి, హకీంపేట్,
**8.కొడంగల్ :** కొడంగల్, హస్నాబాద్, అంగడిరాయచూర్, రుద్రారం
**9.కోటిపల్లి:** కోటిపల్లి, బర్వాద్, మోత్కుపల్లి, ఎన్నారం
10.కుల్కచర్ల , 11. చౌడపూర్ మండల్స్ కుల్కచర్ల, ముజాహిద్పూర్, చౌడాపూర్, బండియర్కిచెర్ల,
**12.మర్పల్లి :** మర్పల్లి, పట్లూర్, కల్కోడ, భూచాన్పల్లి,
**13. మోమిన్ పేట్:** మోమిన్ పేట్, ఎన్కతల,మేకవనంపల్లి, మొరంగంపల్లి



**14. నవాబ్ పేట్:** నవాబ్ పేట్, పుల్మామిడి, ఎక్మామిడి, చిట్టిగడ్డ,
**15.పరిగి:** పరిగి టౌన్, మాదారం, సయ్యద్ పల్లి, రూప్ ఖాన్ పేట్
**16.పెద్దేముల్:** పెద్దేముల్,మంబాపూర్, ఘాజీపూర్, కందనెల్లి
**17.పూడూర్:** పూడూరు, మన్నెగూడ, మిర్జాపూర్, చెంగోముల్
**18.తాండూర్:** తాండూర్, అంతారం, కరణ్ కోట్, గౌతపూర్,
**19. వికారాబాద్:** వికారాబాద్, సిద్దులూర్,మైలర్ దేవరంపల్లి, మద్గుల్ చిట్టెంపల్లి,
**20.యాలాల్:** యాలాల్, రాజీవ్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, అగ్గనూర్, రాస్నం కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## బోడుప్పల్ సర్కిల్ ఫీర్జాదిగూడలోని మోడల్ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కమిషనర్

### వ్యర్థాల వర్గీకరణ, కంపోస్ట్ తయారీపై సమీక్ష



**బోడుప్పల్ (జనంసాక్షి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి గురువారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ మోడల్ డంపింగ్ యార్డ్ (సాలిడ్ వెస్ట్ పార్క్ , ప్రాసెసింగ్ యూనిట్) ను సందర్శించి అక్కడ జరుగుతున్న వ్యర్థాల నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్లు రాధిక గుప్తా, హేమంత్ కేశవ్ పాటిల్, బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజతో కలిసి డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న వ్యర్థాల వర్గీకరణ (వెస్ట్ సెగ్రిగేషన్) ప్రక్రియతో పాటు తడి వ్యర్థాల నుండి కంపోస్ట్ తయారీ విధానాన్ని సమీక్షించారు. డంపింగ్ యార్డ్‌లో తడి, పొడి వ్యర్థాలను వేరు చేసే విధానం, సేకరించిన తడి వ్యర్థాల నుంచి కంపోస్ట్ తయారీ ప్రక్రియ, ప్రాంగణం పరిశుభ్రత నిర్వహణపై అధికారులు కమిషనర్‌కు వివరించారు. వ్యర్థాల వర్గీకరణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని, సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్‌లో శాస్త్రీయ పద్ధతులను పాటించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. అలాగే డంపింగ్ యార్డ్ ప్రాంగణం పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ కంపోస్ట్ తయారీ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎమ్) కె.జాహ్నవి శశాంక్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మోమిన్ పెట్, మర్పల్లి , నవాబుపేట్ ప్రజలకు హెచ్చరిక




**మోమిన్ పేట (జనంసాక్షి):** మోమిన్ పేట మర్పల్లి నవాబుపేట ప్రజలకు హెచ్చరిక అని మోమిన్ పేట సిఐ వెంకటేశం తెలిపారు గురువారం ఏర్పాటు చేసిన సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ... మాడిఫైడ్ సైలెన్సర్ ఉన్న బైక్‌ల వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు మరియు సాధారణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనవసరంగా పెద్ద శబ్దం చేసే మాడిఫైడ్ సైలెన్సర్ బైక్‌లను నడపడం చట్టవిరుద్ధం. ఇకపై ఇటువంటి బైక్‌లు నడిపే వారిపై మరియు బైక్ యజమానులపై జి. వెంకట్ సి.ఐ.మోమిన్ పేట్ సర్కిల్ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తీసుకోబడతాయి. సంబంధిత వారిపై కేసులు నమోదు చేసి కోర్టు లో హాజరు పరచడం జరుగుతుంది. ప్రజల శాంతి భద్రతలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. దయచేసి మాడిఫైడ్ సైలెన్సర్‌లను ఉపయోగించవద్దు.

## రాజ్యసభ సీట్లలో మాదిగలకు అన్యాయం

### మంద కృష్ణ మాదిగ



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** రాజ్య సభ సీట్ల కేయిటాయిం పులో మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం నమ్మ కద్రోహ మని ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పక అధ్యక్షు డు మందకృష్ణ మాదిగ విమర్శించారు. హైదరాబాద్ లోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాల యంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు.తెలంగాణలో మూడు ఎస్సీ రిజర్వ్ లోక్‌సభ స్థానాలు ఉన్నప్పటికీ మాదిగలకు ప్రాతిని ధ్యంఇవ్వలేదని, ఎమ్మెల్సీ స్థానాల్లో కూడా అవకాశం కల్పించలేదని ఆరోపించారు. ఎస్సీ వర్గీకర ణలో కూడా మాదిగ లకు కేవలం9శాతం మాత్రమేఇచ్చిఅన్యాయం చేశారని అన్నారు. కోదాడలో కర్లరాజేష్ లాకప్ డెత్ ఘటనపై ఇప్పటివరకు సీఎం స్ప ందించలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సీట్ల విషయ ంలో నిరసనగా ఈ నెల 13 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వ హిస్తామని మంద కృష్ణ మాదిగ తెలిపారు.ఈ సమావే శంలో డాక్టర్. చిప్పలపల్లి సోమ శేఖర్ మాదిగ,టీవీ నరసింహ మా దిగ,దప్పు మల్లికార్జున్ మాదిగ, సందే కార్తిక్ మాదిగ,డాక్టర్ కొమ్ము శేఖర్ మాదిగ పాల్గొన్నారు.

## కొడంగల్‌లో జరిగే శ్రామిక మహిళా ర్యాలీ సభకు అందరూ కదలి రావాలి

- మహిళా ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని
- పోరాడి సాధించుకు హక్కులను 8గంటల పనివిధానం అమలు చేయాలి



**ధారూర్ (జనంసాక్షి):** మండల కేంద్రంలో గురువారం నాడు ఆశా వర్కర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న సిఐటియు వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ. ..ఈనెల 7న కోడంగల్ లో జరిగే జిల్లా శ్రామిక మహిళ దినోత్సవం ర్యాలీ బహిరంగ సభ పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతు ందని జిల్లాలో ఉన్న ఉద్యోగ కార్మికులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికు లందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.200 సంవత్సరాల క్రితం శ్రామికులకు సమాన హక్కులు కావాలని 8గంటల పనివిధానం కావాలని అందరికీ సమాన హక్కులు ఉండాలని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా పోరాటా లు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలకులు కనీస వేతనం అమలు చేయ కుండా నెలల తరబడి జీతాలు పెండింగ్‌లో ఉంటున్నాయని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించి సమన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించా లని డిమాండ్ చేశారు.లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు మంత్రి సీతక్క హాజరు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు మాదాపూర్‌లోని తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాకు చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి మహిళా కళాకారులు కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సూచించారు.

## రాయికల్ తాండ ప్రైమరీ స్కూల్‌కు సౌండ్ బాక్స్ బహుకరణ

### కమ్మ సమైక్య వేదిక షాద్ నగర్ అధ్యక్షులు మన్నవ సాంబశివరావు



**ఫరూఖ్ నగర్ (జనంసాక్షి):** ఫరూక్ నగర్ మండలం రాయికల్ తాండ ప్రైమరీ స్కూల్ కు మన్నవ నాగరాజు, జానకి వారి పుత్రుడు మన్నవ జస్వంత్ భవీన్ జన్మదినాన్ని పురస్కరించుకొని కమ్మ సమైక్య వేదిక అధ్యక్షుడు మన్నవ సాంబశివరావు ఇంటెల్ సౌండ్ బాక్స్ ను స్కూలుకు బహూకరించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ అర్ కె పతంజలి , సర్పంచి రాజు నాయక్, దాతను శాలువాతో సన్మానించి, పిల్లలకు అవ సరమైన సౌండ్ బాక్స్ బహుకరించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మ సమైక్య వేదిక అధ్యక్షులు మన్నవ సాంబశివరావు, మన్నవ జానకి, ఉపాధ్యక్షులు వైకుంఠ సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి మాకినేని వెంకట్ నారాయణ, హెడ్మాస్టర్ ఆర్కే పతంజలి, సర్పంచ్ రాజు నాయక్, టీచర్లు సరిత, నిర్మల మరియు కమ్మ సమైక్య వేదిక సభ్యులు శివ నాగేశ్వరరావు, నరేష్ ,రుత్విక పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వెళ్తున్న వ్యక్తి రైల్వే స్టేషన్‌లో మృతి

**సికింద్రాబాద్ (జనంసాక్షి):** ఆరోగ్యం బాగా లేక చికిత్స కోసం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి వస్తున్న వ్యక్తి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...యాదాద్రి భువనగిరి జిల్లా, వెల్మజాల గ్రామానికి చెందిన నర్సయ్య(65) ఆరోగ్యం బాగా లేక చికిత్స కోసం తన గ్రామం నుండి భార్య తో కలిసి రైల్లో సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి బయలుదేరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో రైలు దిగి నడుస్తుండగా ఒక్కసారిగా అస్వస్థతకు గురై ప్లాట్ ఫాం పై పడిపోయాడు. వెంటనే తన భార్య 108 కి ఫోన్ చేసింది. వెంటనే స్పందించిన 108 సిబ్బంది చేరుకొని పరీక్షించి మృతి చెందినట్లు చెప్పారు. సమాచారం అందుకున్న జిఆర్పి సికింద్రాబాద్ రైల్వే పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# భయం పైలెట్ బ్లడ్ లోనే లేదు

- ఆదరించిన నేతకు...దూసించడం తగదు
- అభివృద్ధి పైసోయిలేని నాయకులు విమర్శలు మానుకోవాలి
- జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్



**తాండూరు మార్చి 5(జనంసాక్షి):** భయం అనేది పైలెట్ రోహిత్ రెడ్డి బ్లడ్ లోనే లేదని జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం పట్టణంలో ని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కి ఎమ్మెల్యే టికెట్ బిక్ష పెట్టింది మహేందర్ రెడ్డి అని తెలిపారు. 2018 సంవత్సరం ఎమ్మెల్యే ఎన్నికల్లో మహేందర్ రెడ్డి ని ఓటమిపాలు చేసింది పైలెట్ రోహిత్ రెడ్డి అని వివరించారు. 30 రోజుల్లో ఎమ్మెల్యేగా గెలిచామని సంకలు గుద్దుకోవడం కాదు ముందుంది ముసళ్ళ పండుగ అన్నారు. ఎమ్మెల్యేగా ఎలా గెలిచావు మీకు ఎవరు మద్దతు ఇచ్చారు అంతా మాకు తెలుసు అన్నారు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన మహేందర్రెడ్డి ని దూషించడం తగదన్నారు మహేందర్ రెడ్డి ప్రోత్ బలంతో ఎమ్మెల్యేగా గెలిచావని గురించి కోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆరుగ్యారెంటీలు 420 అబద్దపు హామీలు చెప్పి బురడి కొట్టించారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లిపోయిన వ్యక్తులే పార్టీకి మోసం చేశారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తులే ప్రస్తుతం రాజకీయాల్లో లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు సన్యాసి నాయకులను వెంటబెట్టుకుని రోహిత్ రెడ్డి ఓటమికి కోటి కారణాలు అన్నారు. ఆదరించిన వ్యక్తులకే మోసం చేశారని గుర్తు చేశారు. అభివృద్ధి చేశామని సంకలు గుద్దుకోవడం కాదు చేసి చూపించాలని సవాలు విసిరారు. మున్సిపల్ ఎన్నికల్లో 19 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటే బిఆర్ఎస్ పార్టీ 12 స్థానాలు కైవసం చేసుకుదని తెలిపారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీ పై మక్కువ చూపుతున్నారని కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో అవినీతికి అడ్డుపడతామని అడుగడుగునా . కాంగ్రెస్ పాలనలో అవినీతిమయం కొనసాగుతుందని అక్రమ ఇసుక ఎర్ర మట్టి రవాణా జోరుగా సాగుతుందని. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూర్ చరిత్ర తెలుసుకొని మాట్లాడితే మంచిదని అన్నారు. భయం పట్టుకుంది మనో రెడ్డికి అన్నారు ప్రజలు దొంగల పాలనకు స్వస్తి చెప్తారని. కాంగ్రెస్ పార్టీలో జెండా మోసిన నాయకులకు పక్కనపెట్టి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకి ఆదరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరుకుల నరేందర్ గౌడ్ రుద్రు పటేల్ తదితరులు ఉన్నారు.

### నీళ్లివ్వమని అడిగి

# వృద్ధురాలి గొలుసు అపహరణ

### 12 గంటల్లోనే నిందితులను పట్టుకున్న పోలీసులు
### సొత్తు స్వాధీనం




**మల్కాజిగిరి (జనంసాక్షి) :** పని కోసం వచ్చినట్లు నటించి, తాగడానికి నీళ్లివ్వాలని అడిగి ఓ వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును తెంపుకెళ్లిన దంపతులను మల్కాజిగిరి పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి తులంన్నర బంగారు గొలుసుతో పాటు నేరానికి ఉపయోగించిన స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. హనుమాన్‌పేట్‌కు చెందిన మహంకాళి లక్ష్మీకాంతం (65) బుధవారం సాయంత్రం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో. ఒక పురుషుడు, మహిళ తమ చిన్న పాపతో కలిసి వచ్చారు. పగలు, రాత్రి ఇక్కడే ఉండి పని చేస్తాం, ఏదైనా పని ఉంటే ఇప్పించండని బాధితురాలిని నమ్మబలికారు. ఆమె పని లేదని చెబుతున్న క్రమంలో, సదరు మహిళ తన పాపకు తాగడానికి నీళ్లు కావాలని అడిగింది. మానవత్వంతో వృద్ధురాలు నీళ్లు తెచ్చేందుకు ఫ్రిజ్ వద్దకు వెళ్లగా, వెనుక నుంచి వచ్చిన వ్యక్తి ఆమె మెడలోని 2 తులాల బంగారు గొలుసును బలవంతంగా తెంపుకొని పారిపోయారు. బాధితురాలి కుమార్తె పద్మజ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సిఐ సత్యనారాయణ, డీఐ శ్రీశైలం బృందం రంగంలోకి దిగి సీసీ టీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలను పరిశీలించగా, ముషీరాబాద్ రాంనగర్‌కు చెందిన నగరి కిరణ్ రాపిడో డ్రైవర్ అతని భార్య నగరి పావనిగా గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించారు, ఆర్థిక ఇబ్బందుల వల్లే ఈ నేరానికి పాల్పడినట్లు నిందితులు అంగీకరించారు. గురువారం వారిని రిమాండ్‌కు తరలించారు. 12 గంటలలో కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.

### ఉప్పల్ జోనల్ కార్యాలయాన్ని సందర్శించిన కమిషనర్

**పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి -- చెత్త చెదారం తొలగించాలని అధికారులకు ఆదేశాలు**

**ఉప్పల్ (జనంసాక్షి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టీ. వినయ్ కృష్ణ రెడ్డి గురువారం ఉప్పల్ జోనల్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యాలయం పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త చెదారం ప్రజలకు అసౌకర్యం కలిగిస్తోందని గమనించిన కమిషనర్ వెంటనే వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని కమిషనర్ స్పష్టం చేశారు. చెత్త చెదారం ఎక్కడా పేరుకుపోకుండా పారిశుధ్య సిబ్బంది నిరంతరం శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నగర పరిశుభ్రతకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పేర్కొన్నారు. అలాగే కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలపై కూడా కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చే సందర్భం లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి సమస్యను సమయానికి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర అభివృద్ధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఉందని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలను మరింత సమర్థ వంతంగా అమలు చేసి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రజలు కూడా నగర పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. అలాగే కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న పనులపై సమీక్ష నిర్వహించి, ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



# తూర్పున ఉదయించిన నూతన భాగ్యనగరం : ఉప్పల్

## అభివృద్ధి, ప్రకృతి సౌందర్యం, ఆధునిక జీవనానికి ప్రతీక

**ఉప్పల్ మార్చి 05 (జనంసాక్షి):** హైదరాబాద్ మహానగర పు తూర్పు ద్వారంగా నిలిచిన ఉప్పల్ ప్రాంతం నేడు వేగవంతమైన అభివృద్ధి, ప్రకృతి అందాలు, ప్రజా సౌకర్యాలు కలిసిన విశిష్ట ప్రాంతంగా రూపుదిద్దుకుంటోంది. ఒకప్పుడు ప్రశాంతమైన పల్లె వాతావరణంతో ఉన్న ఈ ప్రాంతం ఇప్పుడు ఆధునిక నగర జీవనానికి ప్రతీకగా మారి మహానగర అభివృద్ధి పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. విస్తారమైన రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, క్రీడా వేదికలు, పచ్చని ప్రకృతి అన్ని కలసి ఉప్పల్‌ను సమగ్ర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాయి.

**రవాణా అనుసంధానాల కేంద్రంగా ఉప్పల్**

ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి ప్రధాన కారణంగా నిలిచింది ఇక్కడి విస్తారమైన రహదారి వ్యవస్థ. హైదరాబాద్ నుండి వరంగల్ వైపు వెళ్లే ప్రధాన మార్గం ఈ ప్రాంతం గుండా సాగుతుంది. ఈ మార్గం ద్వారా రామంతపూర్, హబ్సిగూడ, ఎల్‌బీనగర్ వంటి ప్రాంతాలకు సులభంగా చేరుకునే అవకాశాలు ఉన్నాయి. రోజూ వేలాది వాహనాలు రాకపోకలు సాగించడంతో ఉప్పల్ ప్రాంతం నగర రవాణాలో కీలక కేంద్రంగా మారింది. నారపల్లి నుంచి అంబర్‌పేట్ వరకు నిర్మించబడిన ఎత్తైన వంతెనతో ఈ ప్రాంత రవాణా మరింత సౌకర్యవంతంగా మారింది. తూర్పు ప్రాంతాల నుంచి నగర మధ్యభాగానికి చేరుకోవడం మరింత వేగవంతమైంది.

**నగర రవాణాకు ఊపిరిగా మెట్రో**

ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి మరో ముఖ్యమైన అంశం హైదరాబాద్ మెట్రో రైలు. నగర ప్రజా రవాణాలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఈ మెట్రో మార్గం ఉప్పల్ పరిసర ప్రాంతాలకు పెద్ద మద్దతుగా నిలిచింది. ఉప్పల్ ప్రాంతానికి సమీపంలో ఉన్న మెట్రో నిలయాల ద్వారా నగరంలోని ప్రధాన ప్రాంతాలకు సులభంగా చేరుకునే అవకాశం లభిస్తోంది. ప్రతిరోజూ వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు మెట్రో సేవలను వినియోగిస్తున్నారు. దీంతో రహదారులపై వాహన రద్దీ కొంతవరకు తగ్గి ప్రయాణ సమయం కూడా గణనీయంగా తగ్గింది. మెట్రో సౌకర్యం అందుబాటులో ఉండటం వల్ల ఉప్పల్ ప్రాంతంలో నివాస ప్రాంతాల అభివృద్ధి మరింత వేగం అందుకుంది. ప్రజా సేవలకు కేంద్రంగా ప్రభుత్వ సంస్థలు ఉప్పల్ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన అనేక ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉన్నాయి. పోలీసు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ దవాఖాన ప్రజల అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రజల భద్రత, ఆరోగ్యం, పౌర సేవలు ఒకే పరిసర ప్రాంతంలో అందుబాటులో ఉండటం ఈ ప్రాంతానికి ప్రత్యేకతను తీసుకువచ్చింది.

ప్రభుత్వ దవాఖానలో ప్రతిరోజూ వందలాది మంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారు. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందుబాటులో ఉండటం స్థానికులకు




ఎంతో ఉపయోగకరంగా మారింది.

**అంబేద్కర్ విగ్రహం -- నగర గౌరవ చిహ్నం**

ఉప్పల్ చౌరస్తాలో నిర్మించిన మహత్తరమైన భీమ్రావ్ రామ్‌జీ అంబేద్కర్ విగ్రహం ఈ ప్రాంతానికి గౌరవ చిహ్నంగా నిలుస్తోంది. విగ్రహం సమీపంలో నిర్మించిన ఆకాశ నడక మార్గంనగర ఆధునికతను ప్రతిబింబిస్తుంది.

**నల్లచెరువు కట్ట -- ప్రకృతి సౌందర్యానికి చిరునామా**

ఉప్పల్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చే ప్రకృతి సంపదలలో ప్రధానమైనది నల్లచెరువు. హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్లే ప్రధాన మార్గంలో కనిపించే ఈ చెరువు కట్ట ప్రాంతానికి ప్రత్యేక అందాన్ని అందిస్తోంది. ఇటీవలి కాలంలో చేపట్టిన సుందరీకరణ పనుల వల్ల చెరువు చుట్టూ ఉన్న ప్రాంతం మరింత ఆకర్షణీయంగా మారబోతుంది . పనికొన్ని రోజుల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. పచ్చని చెట్లు, నడక మార్గాలు, విశ్రాంతి ప్రదేశాలు ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం ప్రజలకు ప్రకృతి ఒడిలో విశ్రాంతి తీసుకునే స్థలంగా మారుతోంది. సాయంత్రం వేళల్లో చెరువు ప్రజలతో కిటకిటలాడే అవకాశాలు ఉన్నాయి.

**ఉప్పల్ బగాయత్ -- చరిత్రను గుర్తుచేసే హరిత జ్ఞాపకం**

ఉప్పల్ పరిసర ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన ప్రదేశాలలో ఒకటి ఉప్పల్ బగాయత్. ఒకప్పుడు ఈ ప్రాంతం పండ్ల తోటలు, పచ్చని తోటలతో కళకళలాడుతూ ఉండేది. వ్యవసాయ భూములు, చెట్ల తోటలు ఈ ప్రాంతానికి సహజ సౌందర్యాన్ని అందించేవి. కాలక్రమేణా నగర విస్తరణతో నిర్మాణాలు పెరిగినా, ఉప్పల్ బగాయత్ అనే పేరు ఇప్పటికీ ఈ ప్రాంతపు పాత చరిత్రను గుర్తు చేస్తుంది. పచ్చని తోటలతో విరాజిల్లిన ఆ జ్ఞాపకాలు ఈ ప్రాంతపు సంస్కృతిని ప్రతిబింబిస్తూనే ఉన్నాయి.

**క్రీడా వైభవానికి కేంద్రంగా ఉప్పల్**

ఉప్పల్ ప్రాంతం క్రీడా రంగంలో కూడా విశేష గుర్తిం పును సంపాదించింది. అంతర్జాతీయ స్థాయి క్రికెట్ పోటీ లకు వేదికగా నిలిచిన రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ క్రీడా మైదానం ఈ ప్రాంతాన్ని ప్రపంచ క్రీడా పటంలో నిలబెట్టింది. క్రికెట్ పోటీలు జరిగే రోజుల్లో వేలాది మంది ప్రేక్షకులు ఇక్కడికి చేరుకుంటారు. దీనివల్ల స్థానిక వ్యాపారాలకు కూడా ఉత్సాహం ఏర్పడుతోంది.

**అభివృద్ధి - ప్రకృతి సంప్రదాయాల సమ్మేళనం**

మెరుగైన రవాణా వ్యవస్థ, మెట్రో సౌకర్యం, ప్రభుత్వ సేవలు, క్రీడా వేదికలు, ప్రకృతి సౌందర్యం అన్ని కలిసిన సమగ్ర అభివృద్ధి నమూనాగా ఉప్పల్ నిలుస్తోంది. మొత్తానికి ఉప్పల్ ఇప్పుడు కేవలం ఒక ప్రాంతం మాత్ర మే కాదు అభివృద్ధి శిఖరాలకు ఎదుగుతున్న ఒక నగర కావ్యం. విస్తారమైన రహదారులు, సుందరమైన చెరువులు, పచ్చని జ్ఞాపకాలు, ఆధునిక నిర్మాణాలు అన్ని కలసి ఈ ప్రాంతాన్ని మహానగర గర్వకారణంగా నిలబెడుతున్నాయి.